# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

పత్రికా ప్రకటన తేది.29-05-2017.

## ఇప్పటి వరకు 456 మందిని అదుపులోనికి తీసుకున్న మహిళా రక్షక్ బృందాలు.

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు ది.25.01.2017న మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈవ్‌టీజింగ్ జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అనంతరం పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.25.01.2017 నుండి ది.29-05-2017 వరకు నగరంలోని వివిధ ప్రదేశాలైన స్టెల్లా కళాశాల, పంటకాలువ రోడ్డు, ముస్తాబాద్ రోడ్డు, నున్న స్వర్ణ థియేటర్, ట్రెండ్ సెట్ ఎదురుగా, గన్నవరం సెంటర్, ఉయ్యూరు బస్టాండ్, పద్మావతీ ఘాట్, పి.డబ్ల్యు.టీ గ్రౌండ్, రైల్వే డి.ఆర్.యమ్ ఆఫీస్, రైల్వే కాలనీ, అజిత్‌సింగ్ నగర్, దేవీ నగర్, కె.బి.యన్ కాలేజ్, గాంధీహిల్ డౌన్, క.ఎల్.రావు పార్క్, గాంధీ కాలేజ్, అప్సరా థీయేటర్, వై.యస్.ఆర్ కాలనీ, పంజా సెంటర్ చిట్టినగర్ వాగు సెంటర్, కంకిపాడు బస్టాప్, కృష్ణవేణిఘాట్, సత్యనారాయణపురం ఏరియా, ఎ.కే.టి.పి.యం.పాఠశాల, శారధాకళాశాల సమీపాలలో మహిళలను ఈవ్‌టీజ్ చేస్తున్న 456 మంది ఈవ్‌టీజర్లను పట్టుకొని ఈవ్‌టీజింగ్ అరికట్టే దిశగా తగు చర్యరు తీసుకోవడం జరిగింది.

ఈ 456 మంది ఈవ్‌టీజర్స్‌లో మిగిలిన 76 మంది ఈవ్‌టీజర్స్‌కు ఈ రోజున అనగా ది.29.05.2017న పటమటలోని వాసవ్య మహిళా మండలిలో శ్రీమతి చెన్నుపాటి విధ్య గారి ఆధ్వర్యంలో మహిళా మండలి మరియు మహిళా మిత్ర సభ్యులతో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది.

**వీరిలో:-**

- ☆ మైనర్లు- 75 కాగా మిగిలిన వారు మేజర్లు. వీరిలో
- ☆ విధ్యార్థులు - 207
- ☆ ప్రైవేటు ఉద్యోగులు- 38
- ☆ ప్రభుత్వ ఉద్యోగులు- 6
- ☆ రోజువారి కూలిపనులు చేసుకునేవారు 205 మంది ఉన్నారు.

**జోన్‌ల వారిగా :-**

- ☆ సెంట్రల్ జోన్ -77
- ☆ ఈస్ట్ జోన్ -75
- ☆ సౌత్ జోన్ -120
- ☆ నార్త్ జోన్ -79
- ☆ పశ్చిమ జోన్ -105

(మిగతాది 2వ పేజీలో....)

**నగరంలో ఈవ్‌టీజింగ్ ఎక్కువగా జరుగుతున్నట్లుగా గుర్తించిన ప్రదేశాలలో :-**

- ☆ వివిధ పార్క్‌ల వద్ద -92
- ☆ వివిధ బస్టాప్‌ల వద్ద -95
- ☆ వివిధ కళాశాలల వద్ద -68
- ☆ వివిధ సినిమా ధియేటర్స్ వద్ద -35
- ☆ పబ్లిక్ ప్రదేశాలలో -166

ఇప్పటివరకు అదుపులోనికి తీసుకున్న ఈవ్‌టీజర్లకు వాసవ్య మహిళా మండలి సభ్యులు చెన్నుపాటి విధ్య గారి అధ్వర్యంలో స్త్రీ యొక్క ఔనత్యం గురించి, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాల గురించి మరియు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

సెక్సువల్ హెరాస్మెంట్ ఇన్ వర్కింగ్ ప్లేస్ యాక్ట్ 2013 ప్రకారం, ప్రతి కాలేజీ, ఇన్స్టిట్యూట్, హోటల్, రెస్టారెంట్లు మరియు ఏ ఇతర సంస్థలో నైన 10 అంతకంటే ఎక్కువ మహిళలు పని చేసే చోట తప్పనిసరగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఉండాలి. అదే క్రమంలో విజయవాడ నగరంలోని అన్ని ఇన్స్టిట్యూట్‌లు, కళాశాలలు మరియు పాఠశాలలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీని ఏర్పాటు చేసుకోవల్సిందిగా అవగాహక కల్పించడం జరిగింది.

అదే క్రమంలో విజయవాడ నగరంలోని పలు మహిళా హాస్టల్స్‌లను మహిళా రక్షక్ బృందాలచే తనిఖీలను నిర్వహించడం మరియు హస్టల్స్ వారు తీసుకోవల్సిన సమాచారాన్ని వారికి తెలియజేయడం జరిగింది.

ఈ క్రమంలో నగరంలోని ప్రజలు కూడా వారి వారి ఏరియాలో ఏక్కడైనా ఈవ్‌టీజింగ్ లేదా మహిళలను వేధించడం వంటివి జరుగుతుంటే వారు డయల్ 100కు, 4Th లైన్ యాప్‌ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న కంట్రోల్‌రూం పోలీసులు వెంటనే అక్కడ దగ్గర్లోని మహిళా రక్షక్ బృందాలకు తెలియజేయటం, మహిళా రక్షక్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఈవ్‌టీజింగ్‌ను అరికట్టడం జరుగుంది.

--- xx ---